TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 64 | 26 శనివారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

రేపటిలోగా సీఈసీ రాజీనామా చేయాల్సిందే.. లేదంటే గాంధీ జయంతి నుంచి దేశవ్యాప్త నిరసనలు: సీజేపీ

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్
- శనివారంలోగా తప్పుకోకపోతే దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు.

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్



అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేక పోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...

మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని మంత్రి ఉత్తమ్‌కు హరీష్‌రావు లేఖ



హైదరాబాద్ : ప్రస్తుతం గోదావరి నదిలో ఎల్లంపల్లి వద్ద వరద ప్రవాహంభారీగా కొనసాగుతున్నందున మోటార్లు నడిపి రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు.ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు. ఎల్‌నినోను సాకుగా చూపకుండా, అందివచ్చిన గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా ఆన్-ఆఫ్ పద్ధతిలో కాకుండా 24 గంటల పాటు అన్ని మోటార్లు నడిపి జలాశయాలను నింపాలని డిమాండ్ చేశారు. ?గోదావరి జలాల ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించి, 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారని వెల్లడించారు.

రాహుల్, రేవంత్‌కు సుప్రీం తీర్పు చెంపపెట్టు

- దానం అనర్హతతో ఒక వికెట్ ఔట్.. మరిన్ని పడుతయ్
- పార్టీ ఫిరాయింపులతో ప్రజాతీర్పు కాలరాయాలని చూశారు
- ఎక్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం
- ఎన్నికల సంఘం నియంతృత్వ ధోరణి సరికాదు
- ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పదేపదే
- అభ్యంతరాలు చెప్తే పనితీరును సరిదిద్దాల్సి ఉన్నది



ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పార్టీలు, రాజ్యాంగ సంస్థలు, పౌర సంఘాలు, సుప్రీంకోర్టు కలిసి ముందుకు రావాలి : కేటీఆర్ ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డికి చెంప పెట్టు అని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనర్హత నుంచి తప్పించుకొనేందుకు దానం నాగేందర్ చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు తిరసరిం చిందని, హైకోర్టు ఇచ్చిన అనర్హత తీర్పును సమర్థిస్తూ స్పష్టమైన నిర్ణయం వెలువరించిందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

యూపీఐ లావాదేవీలపై చార్జీలు..

వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్

- ఎండీఆర్ చార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న నిర్మల
- ఈ చార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే పరిమితమని స్పష్టీకరణ
- నిబంధనలపై అవగాహన లోపం వల్లే అపోహలు వ్యాపిస్తున్నాయని వ్యాఖ్య



యూపీఐ డిజిటల్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) చార్జీలు విధించనున్నారనే ప్రచారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. ఈ అంశంతో సాధారణ ఖాతాదారులు లేదా వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి జేబుపై ఎలాంటి అదనపు భారం పడదని తెలిపారు. రూ.2,000కు మించిన కొన్ని నిర్దిష్ట డిజిటల్ లావాదేవీలకు ఎండీఆర్ వర్తించినా, అది వినియోగదారులకు కాదని, వ్యాపారులకే పరిమితమని మంత్రి చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు స్పష్టతనిచ్చారు.ఎండీఆర్ అనేది కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్ను, సెస్ లేదా సర్‌చార్జ్ కాదని... ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు వెళ్లదని స్పష్టం చేశారు. బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలు వంటి డిజిటల్ చెల్లింపు వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన ఖర్చుల కోసం ఈ రుసుము ఉంటుందని వివరించారు. ఎండీఆర్ నిబంధనలపై అవగాహన లోపం వల్లే అనవసర అపోహలు వ్యాపిస్తున్నాయని అన్నారు.

...మిగతా 2 లో...

హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ గచ్చిబౌలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు
- ఆయన జయంతి సందర్భంగా శనివారం ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- మన్మోహన్ సింగ్ దేశానికి, తెలంగాణకు చేసిన సేవలను స్మరించుకున్న మంత్రి పొన్నం
- ఆయన నాయకత్వంలోనే ఉపాధి హామీ, ఆర్టీఐ వంటి చట్టాలు వచ్చాయని వెల్లడి
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడిన ప్రభుత్వం



మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. నగరంలోని ఐటీ కారిడార్ అయిన గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (సెప్టెంబరు 26) ఆవిష్కరించనున్నారు.ఈ కార్యక్రమ ఏర్పాట్లను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ విగ్రహం కేవలం ఒక స్మారక చిహ్నం కాదని, దేశ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ పోషించిన పాత్ర, ఆయన ఆర్థిక దార్శనికత, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర నాయకత్వ లక్షణాలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసే ఒక శాశ్వత ప్రతీక అని ఆయన అభివర్ణించారు.

...మిగతా 2 లో...

దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్

భారత్‌కు దిక్సూచి...



దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి

వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి

అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య

స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తే బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు.పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

స్టాలిన్ గారూ, ఈ కేసుపై నోరు విప్పండి

సీఎం విజయ్ ఆగ్రహం

- వీరమణి లైంగిక వేధింపుల కేసుపై నోరు విప్పాలన్న విజయ్
- డీఎంకే హయాంలోనే కేసును తొక్కిపెట్టారని తీవ్ర ఆరోపణలు
- ఈ విషయంలో డీఎంకే, ఏఐఏడీఎంకే కుమ్మక్కయ్యాయని విమర్శ
- ఉప ఎన్నికల ప్రచారంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన సీఎం విజయ్



తమిళనాడు రాజకీయాలు మరోసారి రసవత్తరంగా మారాయి. ప్రముఖ గ్రానైట్ వ్యాపారి ఆర్. వీరమణిపై నమోదైన లైంగిక వేధింపుల కేసు విషయంలో ముఖ్యమంత్రి విజయ్, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "స్టాలిన్ గారూ, ఈ ఉదంతంపై మీ మౌనాన్ని వీడండి" అంటూ డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయ్, డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "2025 అక్టోబర్‌లో, డీఎంకే హయాంలోనే ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదు అందిన ప్పటికీ, వారు నిందితులను రక్షించేందుకు వాస్తవాలను తారుమారు చేశారు. తగిన ఆధారాలు లేవనే సాకుతో కేసును మూసివేశారు" అని విజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో డీఎంకే, ఏఐఏడీఎంకే పరస్పరం సహకరించుకున్నాయని, అందుకే ఆ రెండు పార్టీలు నోరు మెదపడం లేదని విమర్శించారు. తన తల్లిని విమర్శించినా సహిస్తానని, కానీ తమిళనాడులోని మహిళా లోకాన్ని అవమానిస్తే ఊరుకోనని స్పష్టం చేశారు. డీఎంకే శ్రేణులు, వారి కుటుంబ సభ్యులు ఇటువంటి అనైతిక చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలతో జెమ్ గ్రానైట్స్ చైర్మన్ ఆర్. వీరమణితో పాటు, ఆయనకు సహకరించిన శాంతి, మహేంద్ర సింహన్‌లను 2026 ఆగస్టులో పోలీసులు అరెస్టు చేశారు. 2025లో ఓ సామాజిక కార్యకర్త విడుదల చేసిన వీడియో ఫుటేజ్‌తో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుత టీవీకే ప్రభుత్వ హయాంలో ప్రత్యేక పోక్సో కోర్టు గతంలోని క్లోజర్ రిపోర్ట్‌ను తిరస్కరించి, పునర్విచారణకు ఆదేశించింది.

TGTEL/26/A5513
వార్త దీపిక

రాహుల్, రేవంత్‌కు సుప్రీం తీర్పు చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి

ప్రజాతీర్పును గౌరవించకుండా పార్టీ ఫిరాయింపుల ద్వారా ప్రజల మద్దతును కాజేయాలని రాహుల్, రేవంత్ భావించారని విమర్శించారు. స్పీకర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఫిరాయింపుదారులను కాపాడుకోవచ్చన్న యత్నాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని చెప్పారు.న్యాయ సహాయం పొందండి ఎమ్మెల్యేల చోర్.. రాహుల్ ఖైరతాబాద్ ప్రజలు త్వరలో తమ తీర్పును ఇవ్వబోతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడేండ్ల మోసం, విఫలమైన హామీలు, ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకపోవడం, పాలనా వైఫల్యాలపై స్పష్టమైన తీర్పును చెప్పనున్నారని తెలిపారు. దానం నాగేందర్ అనర్హతతో ఒక వికెట్ పడిందని, ఇక ముందు మరిన్ని వికెట్లు పడుతాయని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'నా మాట గుర్తుపెట్టుకోండి.. ఎమ్మెల్యేల చోర్' అంటూ ఘాటుగా విమర్శించారు.కొత్త చట్టాలను పరిశీలించండి నిరంకుశంగా ఎన్నికల సంఘం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకొనే మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం తీరు నియంతృత్వ ధోరణిలోకి వెళ్తున్నదని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పుడు, ఈసీ పనితీరును సరిదిద్దాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ముగ్గురిలో ఇద్దరు ఒక నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు అది మెజారిటీ కాదా? అని ప్రశ్నించారు. ఇప్పటివరకు మెజారిటీ అంటే ఇదే కదా.. ఇప్పుడు దాని నిర్వచనం కూడా మారుతున్నదా? అని నిలదీశారు. ఓటర్ల నమోదు, ఓట్ల తొలగింపు, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చడం వంటి అంశాల్లో సందేహాలకు తావిచ్చేలా నిర్ణయాలు తీసుకుంటే.. 'అసలు మనం ఇంకా ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?' అని కేటీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. తెలంగాణలో ఒకే ఒక సార్.. కేసీఆర్ 'సర్' ప్రక్రియలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించడంపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. 'తెలంగాణలో బీఆర్ఎస్ గెలిచిన స్థానాల్లోనే అత్యధిక ఓట్ల తొలగింపులు ఉండటం ఆశ్చర్యం కలిగించలేదు' అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రస్తుతం ఒకే పోరాటం జరుగుతున్నదని.. ఒకవైపు కేసీఆర్, మరోవైపు మిగతా అందరు ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి అనైతిక, అక్రమ, బహిరంగంగా ప్రకటించని కుమ్మకు రాజకీయాలకు పాల్పడ్డాయని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు ఆ కుమ్మకులోకి ఎన్నికల సంఘం కూడా చేరుతున్నట్టు కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు.రాజకీయ వార్తలు చదవండి 'దేఖ్‌లేంగే' వైబ్.. కేటీఆర్ ఆసక్తికర పోస్టు హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై గణేశ్ శోభాయాత్రలో కేసీఆర్ పాటలకు యువత ఊగిపోతున్నది. 'దేఖ్‌లేంగే' వైబ్స్ ఆ ప్రాంతానికి ఉర్రూతలూగిస్తున్నది. ఈ క్రమంలో కేటీఆర్ గురువారం 'ఎక్స్'లో ఆసక్తికర పోస్ట్ చేశారు. ఓ వైపు కేసీఆర్ నిర్మించిన సచివాలయం, మరోవైపు దేశంలోనే అతిపెద్దదైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం.. మధ్యలో హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న ఫొటోను పోస్ట్ చేశారు. ఐకానిక్ ల్యాండ్ మార్లు కనిపించేలా ఉన్న దృశ్యాన్ని ప్రస్తావిస్తూ.. 'దేఖ్‌లేంగే' వైబ్, ఐకానిక్ ల్యాండ్‌మార్లు కనిపిస్తున్నాయి.. హైదరాబాద్‌లో ఈ సమయంలో నాకు తెలిసిన ఒకరు మాత్రం సంతోషంగా లేరు' అని ఎద్దేవా చేశారు.

రేపటిలోగా సీఈసీ రాజీనామా చేయాల్సిందే.. లేదంటే గాంధీ జయంతి నుంచి దేశవ్యాప్త నిరసనలు: సీజేపీ

మొదటిపేజీ తరువాయి

శనివారం లోగా ఆయన రాజీనామా చేయకపోతే గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్త నిరసనలు చేపడతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. జ్ఞానేశ్ కుమార్ తప్పుకోకపోతే తమ ఆందోళనను దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విస్తరింపజేస్తామని స్పష్టం చేశారు.ఈ మేరకు నేడు అభిజీత్ దీప్కే 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. 'రేపటిలోగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే, సీజేపీ తన దేశవ్యాప్త నిరసనను అక్టోబర్ 2న ముంబైలో ప్రారంభించి, భారతదేశంలోని ఇతర నగరాలకు కూడా తీసుకువెళుతుంది. ఈ గాంధీ జయంతి నాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.అంతకుముందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ.. జ్ఞానేశ్ కుమార్‌ను ఈ దేశానికి అతిపెద్ద ద్రోహిగా, దేశ వ్యతిరేకిగా అభివర్ణించారు. "ఎన్నికల సంఘంపై వచ్చిన ఒక నివేదిక ప్రకారం జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. మన దేశంలో ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యం. కానీ, జ్ఞానేశ్ కుమార్ సీఈసీ అయినప్పటి నుంచి, ఎవరు ఓటు వేయాలో, ఎవరు వేయకూడదో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ఇది ప్రజాస్వామ్యం కాదు, నిరంకుశత్వం. దీనికి ప్రధాన కారకుడు జ్ఞానేశ్ కుమార్" అని దీప్కే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన 48 గంటల్లో పదవి నుంచి దిగిపోవాలని అల్టిమేటం జారీ చేశారు.ఎస్ఐఆర్, ఓటర్ డేటా యాక్సెస్, కొత్త ఓటర్ల నమోదు వంటి కీలక అంశాలపై ఎన్నికల సంఘంలోనే విభేదాలు తలెత్తాయని వస్తున్న వార్తల నేపథ్యంలో సీజేపీ ఈ ఆరోపణలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదే సమావేశంలో పార్టీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత వ్యవస్థ దేశాన్ని ఒక పెద్ద ప్రహసనంగా మార్చేసిందని విమర్శించారు. "ఈ వ్యవస్థ అవినీతిమయమైంది, విఫలమైంది. దేశంలోని యువత మార్పును కోరుకుంటోంది. ప్రాథమిక మార్పులు అవసరమని వారు డిమాండ్ చేస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

నిమర్జన రోజు పిల్లలకు బహుమతులు

వార్త బిపీక న్యూస్

వాంకిడి మండలం కిరిడి గ్రామంలోని ఎస్టీ వాడలో గణేష్ నవరాత్రుల వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేడుకల్లో భాగంగా ఎస్టీ వాడ గణేష్ మండలి ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా పిల్లల్లో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు వారిలో స్నేహభావం, క్రీడాస్ఫూర్తి పెంపొందించే ఉద్దేశంతో ఈ ఆటల పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు పోటీలను తిలకిస్తూ పిల్లలను ప్రోత్సహించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు గ్రామపంచాయతీ సర్పంచ్ అమృత, ఉప సర్పంచ్ సాగర్, గ్రామ పటేల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అమృత, ఉప సర్పంచ్ సాగర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల వేడుకల్లో భాగంగా పిల్లల కోసం ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని తెలిపారు. గ్రామంలో పండుగలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి రైతు ఎఫ్ బి ఓ షేర్లు తీసుకోవాలి

చైర్మన్ ఇనగంటి భాస్కరరావు.

వార్త బిపీక న్యూస్ .

కమాన్ పూర్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ప్రతి రైతు ఎఫ్ బి ఓ షేర్లు తీసుకోవాలని ట్యాక్స్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం రోజున వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో షేర్లు తీసుకున్న రైతులకు సర్టిఫికెట్లను పాలకవర్గం ఆధ్వర్యంలో ఎఫ్.పి.ఓ వాటాదారులకు షేర్ సర్ కమాన్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ బి ఓ)లో సభ్యత్వాలు పొంది, వాటా ధనం చెల్లించిన రైతులకు గురువారం షేర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. .కార్యక్రమంలో పి.ఐ.సి చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు , వైస్ చైర్మన్ చిందం తిరుపతి మరియు డైరెక్టర్లు గుండేటి శ్రీమూర్తి , అడ్వాల చంద్రయ్య , సైన్ లో సత్యనారాయణ,వరాల నర్సింగం , బానోతు లక్ష్మి , చేతుల మీదుగా సభ్యులకు అధికారికంగా ఈ షేర్ సర్టిఫికెట్లను అందజేశారు. ?ఈ సందర్భంగా పి.ఐ.సి చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు మాట్లాడుతూ... సహకార రంగం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఎఫ్.పి.ఓ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. రైతులు సమైక్యంగా ఏర్పడి విత్తనాలు, ఎరువుల కొనుగోలుతో పాటు పంట ఉత్పత్తుల విక్రయాల ద్వారా ఎక్కువ లాభాలు సాధించవచ్చని సూచించారు. ఎఫ్.పి.ఓలో భాగస్వాములైన రైతులకు సొసైటీ ద్వారా అందించే అన్ని రకాల సదుపాయాలు, ప్రోత్సాహకాలు అందుబాటులో ఉంటాయని, మిగతా రైతులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఎఫ్.పి.ఓలో సభ్యులుగా చేరాలని కోరారు. అలాగే ఒక్కో షేరు 100 రూపాయలు ఉంటుందని ప్రతి రైతు కనీసం 20 షేర్లు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ మాట్లాడుతూ రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించని యెడల వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు అర్ధవార్షిక లెక్కలు చూడడం జరిగిందని పేర్కొన్నారు స్వల్ప కాలిక రుణాల యొక్క వడ్డీ వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో ? ప్యాక్స్ సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్, సిబ్బంది రవీందర్, కుమార్, సాబీర్ మరియు పరిధిలోని రైతు సోదరులు, వాటాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం..

ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మన్మోహన్ సింగ్ పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పొన్నం కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు బాటలు వేశాయని గుర్తుచేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటివి అమల్లోకి వచ్చాయని తెలిపారు.తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 2009లో ప్రక్రియ ప్రారంభించాలని నాటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నుంచి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ ప్రభుత్వం, మన్మోహన్ సింగ్ పాత్రను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ఆయన తెలిపారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో ఎంపీగా పనిచేయడం తన రాజకీయ జీవితంలో గర్వకారణమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

అవగాహన పెంచుకుందాం ఐక్యంగా ముందుకు సాగుదాం.

కార్మికులకు అన్యాయం జరుగుతే ఊరుకునేది లేదు.

మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్

టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి.

అర్జీత్రీలో సెంట్రల్ డివిజన్ ముఖ్య నాయకులకు కొత్త కార్మిక చట్టాలపై ప్రత్యేక వర్క్ షాప్.

వార్త బిపీక న్యూస్ .

కార్మిక చట్టాలపై మరింత అవగాహన పెంచుకొని కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా నిరంతరం పాటుపడడం ద్వారా కార్మికుల మన్ననలు పొందుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని మరింత దృఢంగా ముందుకు తీసుక పోగలుగుతామని మంథని మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్ లో అర్జీ త్రీ ఏపీ డివిజన్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంట్రల్ కమిటీ మరియు డివిజన్ కమిటీ ముఖ్య నాయకులకు సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కులు ,సంక్షేమం, కొత్త లేబర్ కోడ్ లపై అవగాహన మరియు శిక్షణతో కూడిన వర్క్ షాప్ ను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి అతిథులుగా పాల్గొనగా సింగరేణి మాజీ పర్సనల్ అధికారి ముప్పిడి రవీందర్ రెడ్డి కార్మిక చట్టాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై నాయకులకు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు కానీ గెలిచిన సంఘాలు కానీ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్మికులకు అలవి గాని హామీలు ఇచ్చి బూటకపు హామీలతో మభ్యపెట్టి గెలిచిన సంఘాలు వాళ్ళ కాలపరిమితి ముగిసే సమయానికి కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక తీరని ద్రోహం చేశాయని దుయ్యబట్టారు. అదేవిధంగా సింగరేణి కంపెనీకి రావలసిన విద్యుత్ బకాయిలు 52,000 కోట్లకు పైగా పేరుకుపోయిన బాధ్యత కలిగిన సంఘాలు ఏ ఒక్కరోజు ప్రభుత్వాన్ని ప్రశ్నించక కంపెనీని నిర్వీర్యం చేస్తున్నాయని దీనిపై కార్మికుల పక్షాన కంపెనీని నిలబెట్టుకునేందుకు గట్టిగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సింగరేణిని ఒక ఆర్థిక వనరుగా వాడుకుంటూ జల్సాలకు ఫుట్ బాల్ క్రీడలకు సింగరేణి సొమ్మును దుబారా చేస్తూ కార్మికులకు మాత్రం తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సందర్భంలో నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని ఊదరగొట్టి మూడేళ్లలో 300 మందిని సైతం అన్ఫిట్ చేయించలేకపోయారని దీనిపై



కార్మికలోకమంతా కన్నెర్ర చేస్తున్నదన్నారు. డివిజన్లో కార్మికుల చిన్నచిన్న సమస్యలు సైతం పరిష్కరించలేక పోయారని, సంక్షేమం విషయంలో వీరి పాలనలో ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిదని పేర్కొన్నారు. కార్మిక వాడల్లో రోడ్లు అద్వానంగా ఉన్నాయని డ్రైనేజీలు సైతం శుభ్రంగా ఉంచలేకపోతున్నారని, 150 మాస్టర్ లేక పోతే డిస్మిస్లు చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని వారి పాపం ఉసురు ఊరికే పోదన్నారు. బి ఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ద్వారా 16,000 మందికి పైగా సీనియర్ కార్మికులకు మెడికల్ అన్ఫిట్ చేసి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని వివరించారు. కార్మికులు అడగకపోయినా ఒక శాతం కరెంటు చార్జీల రికవరీని పూర్తిగా రద్దుచేసి ఏసీ సౌకర్యాన్ని కల్పించిన ఘనత తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని అన్నారు. అనేక అండర్ గ్రౌండ్ గనులను మరియు ఓపెన్ కాసులను ప్రారంభించుకోవడమే కాకుండా ఉన్న వాటిని విస్తరణ అనుమతులు తీసుకురావడం జరిగిందని వివరిస్తూనే తల్లిదండ్రులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించి ఆర్థిక చేయూతను అందించడం జరిగిందని ఇది సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు ఎంతో లాభం చేరుకోరుస్తుందన్నారు. ప్రస్తుత గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసినందున కార్మిక కార్మిక నాయకత్వం మరింత ఐక్యంగా మరింత చైతన్యంగా సమస్యలపై పోరాటం సాగిస్తూ కార్మికుల జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం పోరాటం కొనసాగిద్దామని దీనికి అధినాయకత్వం అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసానిచ్చారు. సందర్భం ఏదైనా పరిస్థితులు ఎట్లున్న కార్మిక సమస్యల పట్ల రాజీలేని పోరాటాన్ని కొనసాగిద్దామని అర్జీత్రీలో గులాబీ జెండాను ఎగరవేసేందుకు కార్మికులు కార్యకర్తలను సమీకరించుకొని చైతన్యపరచుకొని కార్మికుల్లో అభిమానాన్ని చూడమని అఖండ మెజారిటీ సాధించి ఎన్నికలు ఎప్పుడు జరిగిన విజయం సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రామగిరి మండల శాఖ అధ్యక్షుడు శంకేష్ రవీందర్ కమాన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ రామగిరి మాజీ జెడ్పి సభ్యులు శారద కుమార్ పట్టణ అధ్యక్షుడు కాపుర బోయిన భాస్కర్ తోపాటు సెంట్రల్ కమిటీ నాయకులు మరియు డివిజన్ కమిటీ నాయకులు ఓ సి వన్ ఓసి టు ఏ ఎల్ పి సిహెచ్పి ఎస్ అండ్ పిసి పిట్ సెక్రటరీలు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

యూపీఐ లావా దేవీలపై చార్జీలు..

వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపుల్లో వ్యాపారులు ఇలాంటి రుసుములను భరిస్తున్నారని గుర్తుచేశారు. యూపీఐ చెల్లింపుల విషయంలోనూ ఈ చార్జీని కస్టమర్లపైకి నెట్టే అవకాశం ఉండదని మంత్రి తేల్చిచెప్పారు. డిజిటల్ చెల్లింపులను ఉపయోగించే ప్రజలకు సేవలు ఉచితంగానే, ఎప్పటిలాగే అంతరాయం లేకుండా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళానికి గురికావొద్దని సూచించిన ఆమె, ఎండీఆర్ ద్వారా వసూలయ్యే సొమ్ము డిజిటల్ పేమెంట్ నెట్‌వర్క్ నిర్వహణలో భాగస్వామ్యమైన బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థల వ్యవస్థాపక వ్యయాలకే ఉపయోగపడుతుందని వివరించారు.

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు.నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదానం





సంగారెడ్డి, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ దయాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో పట్టణంలోని త్రిశూల్ బాంకెట్ హాల్ నాలుగో అంతస్తులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కె. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మహాదానం. మనం చేసే రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది రోగుల ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానం ఒక గొప్ప సేవాభాగ్యం. ప్రతి ఒక్కర స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న రోగులను ఆదుకోవాలన్నారు. జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కె. దయాకర్ రెడ్డి తన సతీమణి సంఘమిత్రతో కలిసి రోగులకు స్వయంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రిక కర్నాకర్, గోపాల్ రెడ్డి, కృష్ణ, రాహుల్, మనోజ్ రెడ్డి, రజనీకాంత్ ,ఖలీల్, వాజిద్, ప్రియా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

తాండూర్, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో నూతనంగా నిర్మించిన సంఘం ఇందిరా నారాయణ, ఇందిరమ్మ ఇల్లు, 27వ వార్డులో నూతనంగా నిర్మించిన రజియా బేగం, దస్తగిరి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన అనంతరం యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా పట్టణంలోని 9వ 27వ వార్డు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే పట్టణంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఎప్పుడూ పేద ప్రజల కోసమే తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.ఇల్లు లేని పేదలు మరెవరికైనా ఉంటే స్థానిక కౌన్సిలర్ కు సంప్రదించగలరని వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఇతరులు పాల్గొన్నారు.



ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

తాండూర్ సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని తాండూరు పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాలు ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ సేవకు అంకితమైన ఆయన నిరాడంబర జీవితం, రచన,సేవలో ఆలోచనలు నేటి తరాల స్ఫూర్తిదాయకమని నాయకుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్ పటేల్ విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు ఫ్లోర్ లీడర్ 28వ వార్డు కౌన్సిలర్ నాగారం మల్లేశం, 33 వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, బండారు శ్రీకాంత్, సందీప్ కుమార్, మరం మల్లు, రాంసాగర్, వడ్డె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని ప్రసిద్ధ సంగమేశ్వర ఆలయ వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని భక్తులతో కలిసి భక్తి పాటలు ఆలపిస్తూ సందడి చేశారు. వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథునికి వీడ్కోలు పలికారు. భక్తుల నామస్మరణలు, భజనలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా వినాయక మండపం నిర్వాహకులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో విజయవ ంతంగా నిర్వహించిన నిర్వాహ కులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలందరికీ విఘ్నాలు తొలగి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని గణనాథుడిని ప్రార్థించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చీల మలన్న, కోడూరు అంజన్న, చింతా గోపాల్, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, నగేష్, చెన్నకర్, కట్కం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





రైతు సంక్షేమ ధ్యేయంగా పని చేయాలి

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని గార్డెన్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మన్ రాముతో పాటు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్, వైస్ చైర్మన్ కు నూతన పాలకవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ రైతులకు మరింత మేలు జరిగేలా మీ పాలకవర్గశీ సమర్థవంతంగా పనిచేయాలని రైతులకు మంచి సేవలు అందించాలని సొసైటీకి మంచి పేరు మీకు మంచి పేరు తీసుకు వస్తారని ఆశిస్తున్నాను అన్నారు. రైతుల సంక్షేమం ప్రజల అభివృద్ధి నియోజకవర్గ ప్రగతి మనందరికీ లక్ష్యం అందరం కలిసి పని చేసి తాండూర్ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపూర్ణ వందేమాతరం గీతాలాపన కార్యక్రమం

తాండూర్, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :


శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల తాండూరులో విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్,న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్ననమామి భారతం కార్యక్రమంలో భాగంగా బక్కించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతాన్ని 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అలాగే, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పాఠశాలలో సంపూర్ణ వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 550 మంది విద్యార్థులు, ఆచార్యులు,మాతాజీలు,కర్మచారులు, హిందు వాహిని సభ్యులు, పాఠశాల పోషకులు,ఎంతో ఉత్సాహంగా పాల్గొని సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలాపించారు. విద్యార్థులు ఆచార్యులు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు దేశభక్తి జాతీయ భావనతో ఉత్సాహంగా వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి,సమితి సభ్యులు, సంఘ కార్యకర్తలు, హిందూ వాహిని సభ్యులు, పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు, మాతాజీలు, కర్మచార్యులు, విద్యార్థులు. పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వందేమాతరం నినాదంతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల గౌరవ భావాలను మరింతగా పెంపొందించేలా నిర్వహించారు.














బై బై గణేష్. సంబరాలు..

వినాయక నిమజ్జనం కార్యక్రమంలో సంబరాలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ కల్వకుంట చత్రపతి యువజన సంఘం యూత్ పర్యవేక్షణలో వినాయకుని 12 రోజులు పూజలు నిర్వహించి గణనాథునికి ఘనంగా వినాయక నిమజ్జనం కల్వకుంటలో డప్పు చప్పళ్ళు, విద్యుత్ కాంతులతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ భజన చేస్తూ ఆట ఆడుతూ పాడుతూ బయలుదేరి ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. లడ్డు వేలం పాటలో కురుమయ్య శ్రీనివాస్ రూ. 4. 51వేలకు లడ్డు దక్కించుకున్నారు. కాలనీవాసులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.





TGTEL/26/A5513 వార్త దీపిక

రాచ్చన్న స్వామిని దర్శించుకున్న ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్, చంద్రశేఖర్

కోహిర్, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :


కోహిర్ మండలంలోని బడంపేట్ రాచ్చన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్, ఇంచార్జి చంద్రశేఖర్ లు శ్రీ రాచ్చన్న స్వామివారిని దర్శించుకున్నారు. పవిత్రమైన ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ రాచ్చన్న స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం

జహీరాబాద్, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

జహీరాబాద్ పట్టణ సార్వజనిక్ ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన లివినాయక నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా శాంతియుతంగా, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జహీరాబాద్ పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి పండుగలను నిర్వహించడం సంతోషకరమైన విషయమని తెలిపారు. వినాయక నిమజ్జన సమయంలో భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, పోలీసు, అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, జహీరాబాద్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించాయని అన్నారు. నిమజ్జన కార్యక్రమంలో యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రజలందరూ పరస్పరం సహకరించుకుంటూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను ఐకమత్యంతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తుల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ గణనాథుడి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్ లు అబ్దుల్లా, మహిపాల్, విశ్వేశ్వర్, జాకీర్, శంకర్ రెడ్డి,మాజి కేతకీ చైర్మన్ నరసింహ గౌడ్,నాయకులు ప్రభు పటేల్, పురుషోత్తం రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి,శివకుమార్ స్వామి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





గణపయ్య చల్లగా దివించయ్య..!

నవరాత్రి ఉత్సవాలు ఉత్సవాలలో భాగంగా సంబరాలు

సంగారెడ్డి సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ బైపాస్ సాయి బాబా కామన్ వద్ద గత 15 సంవత్సరాలు స్థాపించారు.ఈసారి లడ్డూ వేలం పాట మొదటి లడ్డు రూ. 72వేలకు ముఖేష్ స్వాధీనం చేసుకున్నారు. రెండవ లడ్డు రూ.65,500లకు మల్లేశం స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు, వికాస్ ప్రణీత్, నాగరాజ్, రాజేష్, రామ్ మల్లికార్జున తలారి నవీన్, ముఖేష్, రాకేష్, యాదవ్, వినయ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బై బై గణేష్... గణపతి బప్పా మోరియా..!

చిన్నారుల ఆట పాట... భక్తుల కోలాటం

ఘనంగా గణనాథుని శోభయాత్ర
జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం









సంగారెడ్డి, సెప్టెంబర్ 25, వార్త న్యూస్ :

నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి శుక్రవారం పట్టణ ప్రజలు, భక్తులు, చిన్నారులు కలిసి వినాయకుని నిమజ్జన కార్యక్రమం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయకుని శోభయాత్రలో చిన్నారుల ఆట పాటలతో, భక్తులు కోలాటం, భజనలు చేస్తూ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో అడుగడుగునా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వినాయక నిమజ్జనం విద్యుత్ క్రాంతిల మధ్య గంగారతి భజన సంకీర్తన మధ్య ఆటపాటలతో గ్రామస్తులు, చిన్నారులు బై బై గణేష్ అంటూ, గణపతి బప్పా మోరియా అంటూ గణపయ్యను దర్శించుకున్నారు. జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ కాంతుల మధ్యగంగారతి, భజన సంకీర్తనలు, ఆటపాటలతోజగ్గారెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భరిత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సంస్కృతిని మరింత బలోపేతం చేశాయి. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గంగారతి కార్యక్రమాలు. సామాజిక సేవ, అన్నదానం, పేద విద్యార్థులకు సహాయం గ్రామ శుభ్రత, వృక్షారోపణంవయోవృద్ధులు, అనాథలకు సహాయం యువతకు సంబంధించిన కార్యక్రమాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువకులను సంఘటితం చేయడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయకులను నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు, భక్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బడంపేట్ రాచన్న స్వామి ఆలయ నూతన కమిటీ

14 మంది సభ్యులతో రినివేషన్ కమిటీ ఏర్పాటు
దేవాదాయ శాఖ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు





కోహిర్, సెప్టెంబర్ 25, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని బడంపేట్ గ్రామంలోని శ్రీ రాచన్న స్వామి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆలయ అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు 14 మందితో ప్రత్యేక రినివేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. మూడేళ్ల కాల పరిమితితో ఏర్పాటైన ఈ కమిటీ దేవదాయ శాఖ పర్యవేక్షణలో ఆలయానికి అవసరమైన పునరుద్ధరణ, అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సమాచారం.

14 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ యాక్టు 1987లోని సెక్షన్ 146 ప్రకారం కమిటీని ఏర్పాటు చేశారు. మడపతి జగదీశ్వర స్వామి, రాచమల్ల సరస్వతి, బొలిన్ని శ్రీపాల్, గడ్డ గోపాల్, గొలెముల ప్రతాప్‌రెడ్డి, బొగ్గుల నర్సింలు, బ్యాగరి రాచన్న, డెగుబారి సతీష్, బోయిని రాజు, జాడే అక్షయ్, చీర్ల రాజు, రేణం మురళీధర్, బిల్లపాటి బాపూజీ, గొల్ల రాజ్‌కుమార్‌లను కమిటీ సభ్యులుగా నియమించారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఆలయానికి అవసరమైన మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులకు దేవదాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వం కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎంపి. సురేష్‌కుమార్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అస్మా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. సువర్ణ మల్లన్న పాటిల్, మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, పట్టణ అధ్యక్షుడు ముజాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984